# చట్టాల పైఅవగాహన కార్యక్రమం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03 – వెంకటేశ్వరపురం ఎస్ డీ ఆర్ కళాశాలలో నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం విద్యార్థులకు ప్రస్తుత చట్టాలు, శక్తి యాప్, ఈవ్ టీజింగ్ నివారణ మరియు డిఫెన్స్‌పై అవగాహన ఇచ్చారు. ఇన్స్పెక్టర్ ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి, ఏ అపాయం వచ్చినా తగిన చర్యలు తీసుకోవచ్చని, శక్తి యాప్ ద్వారా సహాయం పొందవచ్చని వివరించారు. 112, 1930, 181, 1098, 1972 వంటి అత్యవసర నంబర్లను ఉపయోగించవచ్చని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు మరియు జిల్లా శక్తి టీమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వెంటనే క్షమాపణ లు చెప్పాలి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03 – ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పార్టీ రంగులు మార్పు చేసిన తర్వాత, ప్రజా సంఘాల నేతలపై అసభ్య పదజాలంతో దాడి చేసిన ఘటనపై సిపిఎం రాష్ట్ర నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తనకు ఓట్లు ఇచ్చిన రైతుల భూసంబంధ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పై నిర్లక్ష్యంగా, దుర్మార్గంగా ప్రవర్తించారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమ భూములను పరిశీలించడానికి వచ్చిన ప్రభాకర్ రెడ్డి గారిని, గుమ్మనూరు జయరాం అసభ్య పదజాలంతో నోటికి వచ్చినట్లు తిట్టడం, రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న నేతను ఉద్దేశపూర్వకంగా అవమానించడమేనని సిపిఎం నేతలు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ , ఈ వ్యవహారం కఠినమైన చర్యగా మరియు రాజకీయ దృష్ట్యా అపన్యాసమని, గుమ్మనూరు జయరాం వెంటనే ప్రజలకు, పార్టీకి మరియు సిపిఎం రాష్ట్ర నాయకులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై నిరంతరం న్యాయముగా పోరాడుతూ, భూముల నష్టపరిహారాన్ని అందించే ప్రయత్నంలో ఉన్న ప్రభాకర్ రెడ్డి పై అసభ్య పదజాలం వాడటం అనుచితమని, ఈ విధమైన ప్రవర్తన వల్ల రాజకీయ ఇమేజ్‌కు నష్టమే అని నాయకులు స్పష్టం చేశారు.

# తహసిల్దార్ కార్యాలయంపై జేసీ ఆకస్మిక తనిఖీ

**అర్జీలు పెండింగ్ పెడితే చర్యలు తప్పవన్న జాయింట్ కలెక్టర్**



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03 – జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బుధవారం బేతంచెర్ల తహసిల్దార్ కార్యాలయంపై ఆకస్మిక తనిఖీ చేసి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందిని ఉద్దేశించి ఆయన గట్టిగా హెచ్చరిస్తూ?అన్నదాత సుఖీభవ పథకం అర్జీలు ఒక్కటైనా పెండింగ్‌లో ఉండకూడదు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవు. మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లకు వచ్చిన దరఖాస్తులు ఆలస్యం చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, “ప్రజా సమస్యలను పెండింగ్‌లో పెట్టి లైట్‌గా తీసుకుంటే క్షమించం” అని జేసీ స్పష్టం చేశారు. వీఆర్వోలు, ఆర్ఐ లాగిన్‌లను పరిశీలించి, రెవెన్యూ సంబంధిత ఫైళ్లను ఆడిట్ చేసిన అనంతరం, తక్షణమే పెండింగ్ క్లియర్ చేయాలని తహసిల్దార్ సిబ్బందికి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగమణి, ఆర్ఐలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం నంద్యాల లో ప్రత్యేక కొత్త బులెటిన్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03 - : నంద్యాలనంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా సూచనల మేరకు, తెలుగు గంగ పథకం పర్యవేక్షక ఇంజనీర్ సి. ప్రతాప్ నేతృత్వంలో రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన నీటి బులెటిన్ విడుదల అయింది. ఈ ప్రయత్నం భవిష్యత్తులో నీటి వనరుల సక్రమ నిర్వహణకు మార్గదర్శకంగా నిలవనున్న రాష్ట్రంలో తొలిసారిగా ప్రవేశపెట్టబడిన కార్యక్రమం."బులెటిన్ ముఖ్యాంశాలు" :వరద హెచ్చరికలు: సంభవించగల వరదలకు ముందస్తు సమాచారం, ప్రజల భద్రతకు మార్గదర్శకత్వం. నీటి స్థితి: జలాశయాలు, నదులు, చెరువులలో నీటి పరిమాణం, భూగర్భ జలాల వివరాలు. నీటి లభ్యత: సాగు, త్రాగునీరు మరియు ఇతర అవసరాలకు నీటి అందుబాటు. కరువు పర్యవేక్షణ: నీటి కొరతను అంచనా వేసి, సంరక్షణ సూచనలు. ప్రజలకు ప్రయోజనం:రైతులు తమ పంటల కోసం నీటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవచ్చు. అధికారులు సమయానుకూలంగా నీటిని మళ్లించగలరు. వరదల ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చు. భూగర్భ జలాల నిల్వలను పెంపొందించే అవకాశాలు కూడా ఏర్పడతాయి. కలెక్టర్ రాజకుమారి గణియా ప్రతి బొట్టు నీటి విలువను ప్రజల్లో బలపరిచే అవకాశముందని తెలిపారు. బులెటిన్ రూపకల్పనలో కృషిచేసిన ఇంజనీర్ సి. ప్రతాప్ మరియు వారి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ వినూత్న బులెటిన్ విజయవంతమైతే, నంద్యాల జిల్లాలో నీటి వనరుల స్థిరమైన నిర్వహణకు ఒక కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది.

# జిల్లా కేంద్రంలో గ్రూపు తగాదాలతోనే బిజెపి–జనసేన బలహీనత

**అధిష్టానం నిర్లక్ష్యం.. గ్రూపుల దెబ్బకు కుంచించుకుంటున్న పార్టీలు**

**రాజకీయ విశ్లేషకుల హెచ్చరిక: అంతర్గత పోట్లాటలతో బలహీనమవుతున్న బిజెపి జనసేన**




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03- నంద్యాల జిల్లా కేంద్రంలో బిజెపి మరియు జనసేన పార్టీలలో వర్గ విభజనలు తీవ్రంగా కొనసాగుతున్నాయి. ఎక్కడ చూసినా రెండు మూడు గ్రూపులు ఏర్పడి, పరస్పర ఆధిపత్య పోరాటం సాగుతున్న దృశ్యం కనిపిస్తోంది. ఎవరికి వారే వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడం, ఆహ్వానాలు కూడా వేర్వేరుగా ఇవ్వడం వల్ల పార్టీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు. దీంతో కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ? పార్టీ శక్తి ప్రజా సమస్యలపై పోరాటం, సమష్టి కృషిలో ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఐక్యత కంటే వర్గపోరాటాలు మిన్నగా కనిపిస్తున్నాయి. అధిష్టానం ఈ విభజనలకు అడ్డుకట్ట వేయకపోవడం వల్ల, క్రమంగా పార్టీల బలహీనత స్పష్టంగా బయటపడుతోందని వారు చెబుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ పరిస్థితి మరింత ప్రతికూల ఫలితాలు ఇవ్వవచ్చని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీలు ఈ విభేదాలను రాజకీయంగా ఉపయోగించుకుని తమ బలం పెంచుకునే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అంతర్గత కలహాలు ఆగకపోతే బిజెపి, జనసేన రెండు పార్టీలూ ఎన్నికలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేరన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఐక్యత లేకపోతే పార్టీలు బలహీనమవడం అనివార్యం అని రాజకీయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పై గుమ్మనూరు జయరాం అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు:-సిఐటియు




విభారే న్యూస్ డోన్ మా ప్రతిని: -సెప్టెంబర్ 3 ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడిన అనుచిత వాక్యలు సిగ్గ చేటు అని ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం, పట్టణ,మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు నక్కీశ్రీకాంత్,పి. రామాంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం లోని గుత్తి పామిడి మండలాల పరిధిలోని ఐదు గ్రామాల్లో సోలార్ విండ్ పవర్ ప్లాంట్లను రెన్యు విక్రమ్ అనే సంస్థ ఏర్పాటు చేస్తున్నదని దీనికి లీజు పద్ధతిలో దళారుల చేత అధికార పార్టీ నేతలు బెదిరింపులతో భూ సేకరణ సాగిస్తున్నారన్న ఆరోపణ లు ఉన్నాయని ఈ నేపథ్యంలో బేతేపల్లి తదితర భూ నిర్వాసిత గ్రామాలలో పరిశీలనకు రైతులతో కలిసి వెళ్లిన ఎపి రైతు సంఘం నాయకులను గుమ్మనూరు జయరాం ఫోన్ లో వ్రాయడానికి వీలుకాని పదజాలంతో బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడడం శోచనీయమని ఎమ్మెల్యే దిగజారుడు తనానికి ఇది నిదర్శనమని వారన్నారు. చేతనైతే భూములు కోల్పోయిన రైతులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసింది పోయి రైతులను కష్ట నష్టాలకు గురి చేసే పెట్టుబడి దారులకు కొమ్ము కాయటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధిగా ఉండి నోరు పారేసుకోవడం మంచిది కాదని హితవు పలికారు. గత ఎన్నికలలో ఇటువంటి నాయకులకు ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో గమనంలో ఉంచుకోవాలన్నారు. ఏది ఏమైనా ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు రైతు సంఘం నాయకులు భయపడరని రైతాంగం సిఐటియు కార్మిక వర్గం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నిరంతరం పేద ప్రజల కోసం రైతాంగం కోసం కార్మిక వర్గం కోసం జీవితాన్ని అంకితం చేసి నిజాయితీగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న కె.ప్రభాకర్ రెడ్డి పై మాట్లాడే అర్హత గుమ్మనూరు జయరాం కి ఎక్కడిదని వారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఇప్పటికైనా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు

# పేదరిక నిర్మూలనే సీఎం లక్ష్యం

**కమిషనర్ బండి శేషన్న**

**3636 కుటుంబాలు గుర్తింపు**

**1085 మార్గదర్శులు ముందుకు**




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03:పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న స్పష్టం చేశారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ “పేదరిక రహిత రాష్ట్రం” సాధించాలన్న దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా చర్యలు చేపట్టారని తెలిపారు. పట్టణంలో మొత్తం 3636 కుటుంబాలు పేదరిక రేఖ కింద ఉన్నవారిగా గుర్తించబడ్డాయి అని పేర్కొన్నారు. అలాగే 1085 మంది మార్గదర్శులు ముందుకు వచ్చి సహకరిస్తున్నారని వివరించారు. పేదరిక నిర్మూలన కోసం దాతృత్వం గలవారు మరింతగా ముందుకు రావాలని ఆయన కోరారు. “పేదల కష్టాలు తగ్గి, సమాజం సుభిక్షంగా ఉండేలా పీ4 కార్యక్రమంకిందమున్సిపల్‌శాఖ కృషి చేస్తోంది. ప్రతి కుటుంబానికి సాయం అందే వరకు మేము కృషి ఆపము” అని కమిషనర్ శేషన్న స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిపేదలకోసంచేపడుతున్నపథకాలకు ప్రజలు భాగస్వా మ్యం కావాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. పీ4 కార్యక్రమం లక్ష్యం ఏమిటి?పేదరిక నిర్మూలనకు పునాది వేయడం. పేద కుటుంబాలను గుర్తించిసహాయంఅందించడం. దాతృత్వంగలవారిసహకారంతో అవసరమైనవనరులుచేరవేయడం. పేదరికరహిత సమాజం సృష్టించడం. “పేదరికం పోయే దాకా ? ప్రజల భాగస్వామ్యం కొనసాగాలి” అని తెలిపారు.

# చిన్నారుల స్వరరంజనతో మాతృభూమి అలరిస్తోంది



విభారెన్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03 – కళారాధన, నంద్యాల ఐఎంఏ మరియు లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన మాతృభూమికి కళార్చన పోటీలలో చిన్నారులు తమ గాన కళతో ప్రేక్షకులను మైమరచారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్‌విభాగాల్లోసోలోమరియుబృందపాటలపోటీలు నిర్వహించబడ్డాయి .దేశభక్తి గీతాలు, శాస్త్రీయ, జానపద పాటలతో చిన్నారులు మాయాజాలం సృష్టించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ బాళలకు గురువారం ఆంగ్ల రైమ్స్, ఇతర విద్యార్థులకు తెలుగు పద్య పఠనం పోటీలు జరుగనున్నాయి. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సీతమ్మ, లక్ష్మి కల్యాణి వ్యవహరించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు, ఇతర అధికారులు పోటీలను పర్యవేక్షించారు.

# ఇన్చార్జి పర్సనల్ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన జి. రామకృష్ణ..

కర్నూలు జిల్లా ప్రతినిధి విభారే న్యూస్ సెప్టెంబరు 03..బుధవారం రోజు కర్నూలు ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజినీరు (మెకానికల్) గా పనిచేస్తున్న జే.రామకృష్ణ, కర్నూలు ఇంచార్జి పర్సనల్ ఆఫీసరుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయ సిబ్బంది రామకృష్ణని అభినందించారు. ఇందువెంట జే.రామకృష్ణ,కర్నూలు ఇంచార్జి పర్సనల్ ఆఫీసరుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు..



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190